క్లుప్తంగా

జిల్లా క్రీడా విభాగం అధ్యక్షుడిగా మహమ్మదాలీ


మహమ్మదాలీ

పులిచెర్ల(కల్లూరు): జిల్లా లయన్స్‌క్లబ్ యువజన, క్రీడావిభాగం అధ్యక్షుడిగా కల్లూరుకు చెందిన లయన్ హమ్మదాలీ నియమితుల య్యారు. ఈ మేరకు లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ చంద్రారెడ్డి ఆయనను నియమించారు. ఏడాది పాటు ఆయన ఈ పదవిలో కొనసా గుతారు. క్రీడలు, విద్య, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిం చాలని కల్లూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పోకల తాతయ్య, సభ్యులు రాజారెడ్డి, రాజేంద్ర, ఆర్ ఎన్ రాజన్ , ప్రకాష్, ఖాన్‌బాషా కోరారు.

హనుమజ్జయంతికి ఏర్పాట్లు

పుంగనూరు: హనుమజ్జయంతి పురస్కరిం చుకుని శనివారం ఆంజనేయస్వామి ఆలయా ల్లో ప్రత్యేక పూజలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తు న్నారు. పట్టణంలోని హనుమంతరాయునిది న్నెలోని శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆల యం, సుబ్బమ్మ చెరువు మొరవలోని ఆంజనే యస్వామి ఆలయం, అరవపల్లె వద్ద ఉన్న ప్ర సన్న ఆంజనేయస్వామి ఆలయాల వద్ద పం దిళ్లు వేశారు. విద్యుత్ దీపాలతో శోభాయానం గా తీర్చిదిద్దారు. అలాగే ఆలయాల వద్ద హో మాలు, అభిషేక పూజలు చేసేందుకు ఆలయ ధర్మకర్తలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

అన్నదానం


బుద్ధిమాంద్యం పిల్లలకు అన్నదానం చేస్తున్న చెంగారెడ్డి

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి, రిమ్మర్స్ బుద్ధిమాంద్యం స్కూల్, అనాథాశ్ర మాల్లోని వందలాదిమందికి స్థానిక ఆస్పత్రి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి అన్నదానం చేశారు. తన పుట్టిన రోజు పురస్కరించుకుని ఆర్భాటా లకు పోకుండా ఈ సేవా కార్యక్రమాలను నిర్వ హించినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాకేష్‌రెడ్డి, ప్రహ్లాద, నక్కపల్లి భాస్కర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, మొరం రమేష్, ఈశ్వర, సిద్ధారెడ్డి, వెంకట్రామిరెడ్డి, ప్రకాష్, కొండారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

చౌడేపల్లె: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 2024–2025 విద్యా సంవత్సరం ఇంటర్మీడి యెట్ గ్రూపుల్లో చేరేందుకు విద్యార్థినీ విద్యా ర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ జయప్రకాష్ గురువారం తెలిపారు. జూన్ 1నుంచి అడ్మిషన్లు స్వీకరిస్తామని, విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకో వాలని కోరారు.

అప్రమత్తతతో అగ్ని ప్రమాదాలను నివారణ


మాట్లాడుతున్న జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి

చౌడేపల్లె: అప్రమత్తంగా వ్యవహరిస్తే చాకచ క్యంగా అగ్ని ప్రమాదాల నివారణ, వాటి నష్టాన్ని అధిగమించడం సాధ్యమేనని జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి అన్నారు. గురువారం బోయకొండ గంగమ్మ కార్యాలయంలో అర్చ కులు, సెక్యూరిటీ, దేవస్థాన సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ మాట్లాడారు. అగ్ని ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన మెళకువలను వివరించారు. లడ్డూ పోటు సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందికి అధునాతన టార్చ్ లైట్లు పంపిణీ చేశారు. సమావేశంలో ఈఓ చంద్రమౌళి, పుంగనూరు ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు ఉన్నారు.

వైభవంగా చండీ సప్తశతి హోమ పూజలు

నగరి : మండలంలోని బుగ్గ అగ్రహారం శ్రీ వన్నూరమ్మ ఆలయంలో చండీసప్తశతి హోమ పూజలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆలయ ఆవరణలో చండీహోమం, శ్రీఖడ్గమాల హోమం, కామ్యర్థ హోమం, యోగినిబలి, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిం చారు. వేదమంత్రోచ్ఛరణలు గ్రామమంతా విని పించాయి. హోమపూజల అనంతరం ధూప, దీప నైవేద్యం, తీర్థప్రసాదాల వినియోగం చేప ట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హోమ పూజలను వీక్షించి అమ్మవారిని దర్శించుకు న్నారు. మొగిలి, దేవరకొండ శివపార్వతుల గోశాల నిర్వాహకులు జ్యోతిష్య జ్ఞానరత్న పాణ్యం శ్రీనివాస శర్మ ఈ యాగపూజలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హోమపూజల నిర్వహణలో పురాణం దుర్గాప్రసాద్ శర్మ, నవీన్ కుమార్ శర్మ, మహేశ్ శర్మ, బ్రహ్మశ్రీ తిప్పావ ఝల శ్రీకాంత్‌శర్మ, నిభణపూడి ఉదయకుమార్ శర్మ, నవీన్ కుమార్ శర్మ సహకారం అందిం చారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పూజాలి వెంకటరెడ్డి, కుమారస్వామి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ వరినాట్లకు నారుమడులు సిద్ధం

- మరో మూడునెలలు కూలీలకు చేతినిండా పనులు


సిద్ధంగా ఉన్న వరిమడులు

పలమనేరు: నైరుతి రుతుపవనాల రాకతో పలమ నేరు నియోజకవర్గంలోనూ తొలకరి వర్షాలు కురు స్తున్నాయి. ఫలితంగా ఈ ప్రాంత రైతన్నలు ఎన్నో ఆశలతో కాడి పనులు చేస్తున్నారు. ఓ వైపు వర్షాధా రిత పంటగా ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ సాగుకు రైతులు సమయాత్తమవుతున్నారు. ముందుగానే దుక్కులు దున్నిన రైతులు విత్తనాలను వేస్తున్నారు. ఇక నీటి వసతి ఉన్న రైతులు మాత్రం వరిసాగు కోసం నాలుగు నెలలకే కోతకొచ్చే వరి రకాలను నారుపోసే పనుల్లో ఉన్నారు. పల్లెల్లో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. మరోవైపు వ్యవసాయ కూలీలకు చేతినిండా పని లభించినట్టే!

నారుమడులు సిద్ధం

ఈ ఖరీఫ్ సీజన్‌లో వరినారుమడులను రైతులు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ప్రాంతంలో సరాసరి వరి విస్తీర్ణం 1658 హెక్టార్లు వుండగా ఈ సీజన్‌లో సుమారు 1100 హెక్టార్ల వరకూ వరి సాగయ్యే అవ కాశముందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది. ఈ మేరకు తక్కువ రోజుల వరి విత్తనాలను రైతులు నారు పోస్తున్నారు. బోర్లలో నీరున్న రైతులు చింతపువ్వు కార్తెలో వరి నాటేందుకు ఆసక్తిని చూపుతున్నారు.

కూలీలకు చేతినిండా పనులు

పల్లెల్లో వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో కూలీలకు ఇక చేతినిండా పనులు లభించ నున్నాయి. జూలై రెండో వారం వరకూ వేరుశనగ విత్తనాలేయడం, ఆపై వరిమడుల పనులు, తర్వాత కలుపు పనులు.. ఆపై మొదలయ్యే వరి కోతల దాకా వీరికి కూలి పనులకు ఇబ్బంది ఉం డదు. ఇక వరినాట్ల సమయంలో కూలీలకు డిమాండ్ ఏర్పడే అవకాశం ఉంది.

నారు మడుల్లో కార్బోఫిరాన్ గుళికలు చల్లాలి

ఇప్పటికే నారు మడులు సిద్ధం చేసుకున్న రైతులు నారు మడుల్లో కార్బోఫిరాన్ గుళికలను ఎకరాకు కేజీ చల్లాలి. దీనివల్ల 40 రోజుల వరకూ ఎలాంటి చీడపీడలు ఆశించవు. శ్రీవరి సాగు గురించి రైతులకు అవగాహన కల్పిస్తూనే వున్నాం. శ్రీవరి విధానంతో నాట్లు వేస్తే అధిక దిగు బడి సాధ్యమే.

– సంధ్య, ఏఓ, పలమనేరు

ఈ ఏడాది అన్నీ అనుకూలమే



ఓవైపు వేరుశనగ విత్తనాలు వేసేందుకు పరిస్థితి అనుకూలం గా ఉంది. ఇక వరి నార్లు పోసి వరి నాట్లకు సిద్ధంగా ఉన్నాం. గత మూడేళ్లుగా వానలు బాగా కురుస్తున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ బోర్లలో నీళ్లు పుష్కలంగా వస్తున్నాయి. ఐదేళ్లుగా వరి సాగు చేస్తున్న రైతులకు నష్టం రాలేదు. అందుకే ఈ సీజన్‌లోనూ వరి నాటేం దుకు సిద్ధమయ్యాం.

– బాబు రెడ్డి, రైతు, జగమర్ల

కేంద్ర బలగాలతో పోలీసుల కవాతు


కల్లూరులో పోలీసు కవాతు

పులిచెర్ల(కల్లూరు): జూన్ 4న ఓట్ల లెక్కింపు పురస్క రించుకుని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు జరగకుండా చూడటమే తమ ఉద్దేశమని కల్లూరు సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ రవిప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం అవగాహన కల్పించేందుకు గురువారం కేంద్ర బలగాలతో కల్లూరు, కొత్తపేట, మంగళంపేట, పులిచెర్ల, రేణుమాకుల పల్లె, అయ్యావాండ్లపల్లెల్లో పోలీసులు కవాతు నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ, ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న తరుణంలో జూన్ 4న ఎన్నికల అనంతరం వరకు ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు అనుమతి లేదన్నారు. అలాగే బాణసంచా పేల్చడం చేయరాదన్నారు. ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లం ఘిస్తే చర్యలు తప్పవన్నారు.

విద్యుత్ స్తంభానికి మరమ్మతులు


విద్యుత్ స్తంభానికి చేస్తున్న మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..

పుంగనూరు: స్థానిక పీఎల్ఆర్ మినీ బైపాస్ రోడ్డులో అధికారులు మర మ్మతులు చేయించారు. ఈనెల 28న సాక్షి దినపత్రికలో 'కూలేస్థితిలో విద్యుత్ స్తంభం' శీర్షికతో ప్రచురిం చిన కథనంపై కమిషనర్ నరసింహప్రసాద్ స్పం దించారు. దీనిని తొలగించి, మరమ్మతులు చేసి నిలబెట్టి, ప్రమాదాలకు తావివ్వకుండా చేశారు.

గెలుపు వైఎస్సార్‌సీపీదే

పలమనేరు: జూన్ 4న అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పలమనేరులో వైఎస్సార్‌సీపీ విజయం సాధించ డం ఖాయమని పలమనేరు నియోజకవర్గ మాజీ కో–ఆర్డినేటర్, సినీ నిర్మాత రాకేష్‌రెడ్డి జోస్యం చెప్పారు. స్థానిక యోగి వేమారెడ్డి సంక్షేమ సంఘ కార్యాలయంలో గురువారం ఆయన ఇక్కడి నాయకులతో కలసి మాట్లాడారు. పలమనేరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ సంక్షేమ పథకా లతో 70 శాతం మంది లబ్ధి పొందారన్నారు. వీరందరూ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలి పారని, దీంతో ఇక్కడ ఎమ్మెల్యేగా వెంకటేగౌడ గెలుపు ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి చైర్మన్ చెంగారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, భాస్కర్‌రెడ్డి, రమేష్ రెడ్డి, కొండారెడ్డి, పెద్దపంజాణి మండల కన్వీనర్ బాగారెడ్డి, వైస్ ఎంపీపీ జీడీబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గొల్లపల్లెమ్మ ఉత్సవాలు



గొల్లపల్లెమ్మ ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకులు, పూజకు హాజరైన మహిళలు

రొంపిచెర్ల: మండలంలోని గానుగచింత దాసరి గుండెంలో గొల్లపల్లెమ్మ ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో ఆది వారం వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. తొలిరోజు మధ్యాహ్నం 2 గంటలకు కీచకవధ హరికథాగానం చేశారు. రాత్రి 8 గంటలకు భక్త ప్రహ్లాద నాటకం ప్రదర్శించారు. తొలుత ఉదయం మహిళలందరూ తమ ఇళ్ల నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లిం చారు. ఆలయ కమిటీ భక్తులకు ప్రసాదాల విత రణ చేశారు. 31న మధ్యాహ్నం 2 గంటలకు పద్మ వ్యూహం హరికథ, రాత్రి 8 గంటలకు శ్రీసాసవల చిన్నమ్మ కథ, జూన్1వ తేదీ రాత్రి 8 గంటలకు గొల్లపల్లెమ్మను పుష్ప పల్లకిలో ఊరేగింపు, 2వ తేదీ ఉదయం రాగాదీపాలు, బోనాలు వైభవంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ తెలిపింది. అలాగే ఉత్సవాలు ముగిసేవరకూ ప్రతి రోజూ అన్న దానం చేయనున్నట్టు తెలియజేసింది.

సచివాలయ ఉద్యోగినికి బంగారు నంది అవార్డు


కృష్ణారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సుమతి

గంగాధర నెల్లూరు: మండలంలోని నెల్లేపల్లి గ్రా మ సచివాలయ ఉద్యోగిని తోట సుమతికి గాన కళా సేవారంగంలో అత్యుత్తమ సేవలందించినం దుకు ప్రతిఫలంగా బంగారు నంది అవార్డును ఇం దిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ద్వారా ప్రముఖ సినిమా దర్శకుడు, నటుడు కృష్ణారెడ్డి ప్రదానం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన గాన పోటీల్లో ప్రతిభ కనబరచినందుకు సుమతికి బంగారు నంది మెమెంటోతో పాటు ప్రశంసాప త్రాన్ని సైతం అందజేశారు. ఆంధ్రప్రదేశ్, తెలం గాణ తెలుగు రాష్ట్రాల్లో ప్రతిభ కనబరచిన సుమ తిని పలువురు స్థానికులు ప్రశంసించారు.

పుత్తూరులో ఆక్రమణల తొలగింపు


ఆక్రమణల తొలగింపును పర్యవేక్షిస్తున్న కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి

పుత్తూరు: పట్టణంలోని కార్వేటినగరం రోడ్డులోని ఆక్రమణ లను గురువారం మున్సిపల్ అధికారులు తొలగించారు. ఈ సం దర్భంగా మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎన్‌రెడ్డి మీడియాతో మాట్లా డుతూ నగరం రోడ్డులోని డ్రైనేజీని పూర్తిగా ఆక్రమించి దుకాణాలు వెలిశాయన్నారు. పట్టణ జనాభా పెరిగిన నేపథ్యంలో మురుగునీరు, వర్షపునీరు పోవడానికి అనుగుణంగా డ్రైనేజీని పునఃనిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రూ.8 లక్షలతో చేపట్టిన పనుల నిమిత్తం ఆక్రమణలను తొలగించినట్లు స్పష్టం చేశారు.

పూల దుకాణాలు, ఆటోస్టాండ్ ఖాళీ చేయాలి..

నగరం రోడ్డులో వన్‌వే ఏర్పాటు చేయడంలో భాగంగా రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసు కున్న పూల దుకాణాలను, అలాగే ఆటోస్టాండ్ సైతం పోలీసుల సహకారంతో ఖాళీ చేయించను న్నట్లు తెలిపారు. శుక్రవారం నాటికి పూల దుకా ణాలు, ఆటోస్టాండ్ స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని స్పష్టం చేశారు. డ్రైనేజీలపై ఎవరైనా ఎటువంటి ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిం చారు. పట్టణంలో ఆక్రమణలను దుకాణదా రులు స్వచ్ఛందంగా తొలగించాలని లేనిపక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.

డబ్బులివ్వండి మహాప్రభో!

- ఎన్నికల వాహనాలకు డీజిల్ సొమ్ము ఇవ్వలేదని డ్రైవర్ల ఆందోళన


పుంగనూరు ఆర్వో కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న డ్రైవర్లు

పుంగనూరు: ఎన్నికల విధులలో వినియోగించిన కార్లకు డీజిల్, తమకు భోజన ఖర్చుల సొమ్ము ఇవ్వలేదని నిరసిస్తూ గురువారం వాహనాల డ్రైవర్లు స్థానిక ఆర్వో కార్యాలయం వద్ద ఆం దోళన చేశారు. వివరాలు.. ఈనెల 13న ఎన్నిక లలో అధికారులకు, ఈవీఎంలను తరలించేం దుకు 25 వాహనాలను రవాణాశాఖ అధికారులు రిటర్నింగ్ ఆఫీసర్‌కు కేటాయించారు. ఈ వాహ నాలకు డీజిల్‌తో పాటు డ్రైవర్లకు భోజన సదుపా యాలను ఆర్వో కార్యాలయం సమకూర్చాల్సి ఉంది. అయితే 20 రోజులు అవుతున్నా సుమారు 3 లక్షల రూపాయల డీజిల్ డబ్బులు, భోజనాల ఖర్చు ఆర్వో కార్యాలయం ఇవ్వకపోవడంతో డ్రైవర్లు రోజూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఓట్ల లెక్కింపు పూర్తయితే ఆర్వో అం దుబాటులో ఉండరని, ఆ వ్యవస్థ రద్దు అవుతుం దని తెలుసుకున్న డ్రైవర్లు ఆందోళన బాట పట్టారు. తమకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు.

ఒక శాఖపై మరో శాఖ నెపం

ఈ విషయమై ఉన్నతాధికారులను వివరణ కోరి నప్పుడు ఒకరిపై మరొకరు నెపం వేసుకునే ధోర ణిలో మాట్లాడారు. రిటర్నింగ్ ఆఫీసర్ మధు సూదన్‌రెడ్డి 'సాక్షి' ఫోన్‌లో వివరణ కోరగా.. కోరగా వాహనాలకు డీజిల్, అద్దె ఇత్యాది వాటిని రవాణాశాఖ చెల్లిస్తుందని, తమకు సంబంధం లేదని, ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇదే విషయమై డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ నిరంజన్‌రెడ్డిని వివరణ కోరగా.. డీజిల్, భోజన సదుపాయాలు ఆర్వో సమకూర్చాలని, ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తో సంప్రదించి, డ్రైవర్లకు న్యాయం చేస్తామని, ఎవరూ ఆందోళన చెందనవసరం లేదన్నారు.

కుప్పం ఫలితాలపై బెట్టింగ్‌ల జోరు

- భరత్ గెలిస్తే 12 పొట్టేళ్లు సమర్పిస్తానని అమ్మవారికి ఓ నాయకుడి మొక్కుబడి
- గెలిచేది బాబే..కాదు భరత్..అని మరో ఇద్దరు నేతలు రూ.5లక్షల పందెం!
- పట్టణంలో ఇదే హాట్ టాపిక్
- పిచ్చాపాటీ రాజకీయాలకు వేదికలైన టీ దుకాణాలు



కుప్పం: కుప్పం శాసన సభ స్థానానికి జరిగిన సార్వ త్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ, టీడీపీ మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. ఎన్నికల పోలింగ్ ముగిసి 18 రోజులైంది. ఓట్ల లెక్కింపు తేదీ సమీపించే కొద్దీ ఫలి తాలపై ప్రజల్లో ఉత్కంఠ పెరుగుతోంది. కుప్పం చరి త్రలో ఎప్పుడూ లేని విధగా ఎన్నికలు ప్రశాంతంగా పోటాపోటీగా సాగింది. ఓటర్లు సైతం ఎక్కడ అసహ నానికి గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ పోలింగ్ ఫలితాలపై కుప్పంలో బెట్టింగ్‌లో తారస్థాయికి చేరుకున్నాయి. ఈ ఎన్నికల సమయానికి శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరతో పాటు గ్రామాల్లో సైతం స్థానికంగా ఉన్న అమ్మవారికి దేవాలయాల్లో ఉత్సవాలు నిర్వహిం చారు. ఈ నేపథ్యంలో ఆయా పార్టీ నేతలు తమ అభి మాన నాయకుడు గెలిస్తే భారీ ఎత్తున్న అమ్మవారికి మొక్కులు చెల్లిస్తామని పూజలు చేశారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ గెలిస్తే 12 పొట్టేలు పిల్లలు అమ్మవారికి మొక్కు కింద సమర్పిస్తానని కుప్పం మం డలం కృష్ణాదాసనపల్లె పంచాయతీకి చెందిన ఒక నాయకుడు అమ్మవారికి మొక్కాడు. అలాగే వైఎస్సార్ సీపీ ఈసారి కుప్పంలో విజయకేతనం వేస్తుందని వైఎస్సార్ సీపీ నేత ఒకరు టీడీపీ నేతతో లక్ష రూపా యల పందెం కట్టారు. అంతేకాకుండా రాష్ట్రంలో వైఎ స్సార్ సీపీ మళ్లీ అధికారం వస్తుందని వైఎస్సార్ సీపీ నాయకుడు, టీడీపీ అధికారంలోకి ఓ టీడీపీ నాయ కుడు ఇద్దరూ కలసి 5 లక్షలు పందెం కాయడమే కాకుండా ప్రామిసరీ నోటు సైతం రాసుకోవడం పట్ట ణంలో హాట్ టాపిక్‌గా మారింది. బెట్టింగ్ కట్టిన ఇద్దరూ నేతలు బడా నేతలు కావడం, పెద్దమొత్తంలో పందెం కాయడంతో అందరిలో ఆసక్తి, ఉత్కంఠ రేపిం ది. అంతేకాకుండా వీరి బెట్టింగ్ మరోవైపు టీడీపీ అదే పనిగా ఊదరగొట్టిన చంద్రబాబుకు లక్ష మెజార్టీపై కూడా చర్చకు దారితీసింది. చంద్రబాబుకు అంత సీన్ లేదని, స్వల్ప మెజార్టీతో గటెక్కవచ్చని లేదా ప్రజలు మార్పు కోరుకుంటే ఓటమి చవిచూడక తప్పవని టీ దుకాణాల వద్ద రోజూ పిచ్చాపాటీ రాజకీయాలకు వేదికలయ్యాయి. 2024 ఎన్నికలు కుప్పం చరిత్రను ఏ మలుపు తిప్పుతాయోనని ఇక వేచిచూడాలి.

గొడవలకు పాల్పడితే క్రిమినల్ కేసులు


మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసులు

రొంపిచెర్ల: జూన్ 4న ఓట్ల లెక్కింపు, ఎన్నికల ఫలి తాల విడుదల రోజున యువత గొడవలకు దూరంగా ఉండాలని సీఐ శ్రీనివాసులు హితవు పలికారు. గురువారం సాయంత్రం ఆయన రొం పిచెర్ల పోలీసుస్టేషన్‌లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువకులకు సమావేశం నిర్వహిం చి మాట్లాడారు. ఎన్నికల ఫలితాల అనంతరం బాణసంచా పేల్చడం, సంబరాలు చేసుకోవడం పై పోలీసుల అనుమతి తప్పనిసరిగా ఉండాల న్నారు. ప్రతి గ్రామంలో పోలీసు 30 యాక్ట్, 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ఎక్కడైనా అల్లర్లు, గొడవలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, క్రిమి నల్ కేసులు బనాయిస్తామని హెచ్చరించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని యువత కేసులకు దూరంగా ఉండాలన్నారు. ఏప్రిల్ నెలలో రౌడీషీటర్లను బైండోవర్ చేసుకుని రూ.లక్ష పూచీ కత్తుతో విడుదల చేశామని తెలిపారు. రౌడీషీ టర్లు గొడవలలో పాల్గొంటే వారిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సుకుమార్, ఏఎస్ఐ తులసీరామ్ తదిత రులు పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే ఉపేక్షించం

రామకుప్పం: ఓట్ల లెక్కింపు రోజున మండలం లో రాజకీయ పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు గొడవలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని రామకుప్పం ఎస్ఐ శివకుమార్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం స్థానిక పోలీస్‌స్టేషనులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేప థ్యంలో సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు నిఘా పెంచినట్లు తెలిపారు. అలాగే రౌడీషీటర్లు గొడవ లకు పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. విజయోత్సవ ర్యాలీలు, బాణ సంచా పేల్చడం కార్యక్రమాలు నిషేధం ఉందని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంతవరకు ఎవరూ నిబంధనలు ఉల్లంఘించరాదన్నారు.

రేపటి నుంచి గంగమ్మ జాతర


గంగజాతర నిర్వహణపై మాట్లాడుతున్న నిర్వాహకులు

పలమనేరు: మున్సిపాలిటీలోని గంటావూరులో శని వారం నుంచి జూన్ 10వ తేదీ వరకు తిరుపతి గం గమ్మ జాతర నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. శనివారం గ్రామంలో గంగచాటు, జూన్ 8న గంగమ్మ శిరస్సు మెరవణి, 9న అమ్మవారి విశ్వ రూప దర్శనం, 10న జలధిని నిర్వహించనున్నట్టు నిర్వాహకులు గ్రామ ఆలయ కమిటీ తెలిపింది. జాతర నేపథ్యంలో ఆలయానికి పెయింటింగ్ కోసం గంటావూరుకు చెందిన మురుగన్ లక్ష విరా ళంగా అందజేసి పనులు చేయించారు. అలాగే పూలరెడ్డి ఆలయం వద్ద రూ.30వేలతో అభివృద్ధి పనులు చేయించారు. జాతర కార్యక్రమాలను విజ యవంతం చేయాలని ఆలయ కమిటీ నిర్వా హకులు కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సీఎస్ నవీన్, సేటు, చేపల బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ ఒలంపియాడ్‌లో మంగళపల్లె విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు


రేవతి


పునీత్‌సాయి

బంగారుపాళెం: మండలంలోని మంగళపల్లె జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్లోబల్ ఒలంపి యాడ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ సాధించినట్లు హెచ్ఎం రాజ్యలక్ష్మి తెలిపారు. స్థానిక పాఠశాల ఆవరణలో గురువారం జాతీయ స్థాయిలో ఒలంపియాడ్ మాథ్స్, సైన్స్ పోటీలను నిర్వహించిందన్నారు. పాఠశాలలో 10వ తరగతి చదు వుతున్న రేవతి, 9వ తరగతి చదువుతున్న పునీత్ సాయి జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ, పాఠశాలకు చెందిన రేవతి, పునీత్ గణిత ప్రజ్ఞాధారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అబ్బుర పరుస్తున్నారని చెప్పారు. ఒలంపియాడ్ పోటీల్లో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం పొందడం గర్వకారణమని పేర్కొ న్నారు. హెచ్ఎం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, పాఠశాల నుంచి 21 మంది విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు. నలుగురికి గోల్డ్‌మెడల్స్, 9 మందికి ప్రత్యేక ప్రశంసా పత్రాలు వచ్చాయన్నారు. గ్రామీణ ప్రాంత విద్యా ర్థులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించి ప్రోత్స హించినట్లైతే ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉం దన్నారు. గ్లోబల్ ఒలంపియాడ్ ప్రతినిధి జగత్‌బాబు మాట్లాడుతూ, వివిధ రాష్ట్రాల్లో 1200 పాఠశాలల్లో నిర్వహించిన గ్లోబల్ ఒలంపియాడ్‌లో మంగళపల్లె విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీ యమన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు పార్థ సారథి, గగన్‌దీప్, సిరి, కీర్తన, హేమ, లహరి, లల్లుప్రసాద్, హిమ, చాణిక్య, కౌశిక్, మోహన్‌కృష్ణ ఉత్తమ ప్రతిభ కనిపించారని చెప్పారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు అరుణ్‌శివప్రసాద్, సం జీవిని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు పిళ్లారప్ప, భారతి, సంపంగి, మోహన్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.